జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి




బుధవారం 10 డిసెంబర్ 2025 పేజీలు : 14

2 లో..



వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన ఈఓ

## ప్రజా ప్రతినిధులుగా ఉంటేనే గ్రామాలు
# అన్ని రంగాలలో అభివృద్ధి

**నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి**



**నిడమానూరు,డిసెంబర్9(ప్రజా జ్యోతి):**

ప్రజా ప్రతినిధులుగా ఉంటేనే గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి అన్నారు.అదేవిధంగా ప్రజాపాలన ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు చేయడంతో పాటు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి .అధికార పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థులను,వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పేర్కొన్నారు . గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నిడమానూరు మంగళవారం మండలంలోని వెనిగండ్ల,బంకాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వార్డు మెంబర్ల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.ప్రచార కార్యక్రమంలో పాల్గొని.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మిగతా 2లో

## పెద్ద బావి ( చాకంపల్లి) ఏకగ్రీవ సర్పంచ్

**ఆలేరు డిసెంబర్ 9 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం పెద్ద బావి ( చాకంపల్లి ) స్థానిక సంస్థ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెలుపుల రజిత శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు గ్రామ సమస్యలు అందరి సమక్షంలో తీరుస్తానాని హామీ ఇచ్చారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేసి చాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాటూరి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల స్వామి, మాటూరు సర్పంచ్ అభ్యర్థి దడిగ సత్యనారాయణ, రాములు, ఐలయ్య, శ్రీధర్ రెడ్డి ,రాములు తదితరులు పాల్గొన్నారు




2



## ఏడు దశాబ్దాల తెలుగు ప్రజల గుండె చప్పుడు సాగర్ ప్రాజెక్ట్

రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల జీవన నిధి
లక్షల మంది శ్రమతో నిర్మించిన ప్రపంచ అతిపెద్ద రాతి కట్టడం
22 లక్షల ఎకరాల ఆయకట్టుకు జీవనాడి

## రాజాపేట లో ఎన్నికల సామాగ్రి
# పంపిణీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**రాజాపేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)**

ఈనెల 11వ తేదీ గురువారం నాడు జరుగు గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మంగళవారం రాజాపేట మండలంలోని ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం మీనాక్షి ఫంక్షన్ హాల్ ను సందర్శించి సూచనలు ఇచ్చారు. మండల అభివృద్ధి అధికారి నాగవేణి కి, మండల విద్యాధికారి చందా రమేష్, మండల పంచాయత్ అధికారి ఆవుల కిషన్, మండల పర్యవేక్షకులు ఇన్నారెడ్డి లకు ఎన్నికల గురించి తగు సూచనలు చేసి ఎన్నికలు సజావుగా జరగాలని ఆదేశించారు. మండలానికి కేటాయించబడిన జోనల్ అధికారులు బస్సులు వివరములు రోడ్డు వివరములు పోలింగ్ స్టాఫ్ పిఓ, ఓపిఓ, స్టేజ్ టు అధికారుల వివరములు ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. రాజపేట మండలంలో మొత్తం 16 రూట్లలో 16 బస్సులను ఏర్పాటు చేసినట్లు నాలుగు జోన్లుగా విభజించి 230 పిఓలు 230 ఓపిఓ లను 25 స్టేజ్ టు ఆఫీసర్లను నియమించినట్లు ఎంపీడీవో చెప్పారు.



## అందరికీ సత్వర న్యాయం అందేలా చూస్తా

2

నూతన జిల్లా ఐదవ అదనపు న్యాయమూర్తి చంద్రశేఖర్ రావు



# పాత గుట్ట వైకుంఠ ఏకాదశి పర్వది ఏర్పాట్లను పరిశీలించిన ఈఓ వెంకట్రావు...

యాదగిరిగుట్ట డిసెంబర్9(ప్రజా జ్యోతి)

యాదగిరిగుట్ట అనుబంధ దేవాలయం పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని సందర్శించిన ఆలయ ఈవో వెంకట్రావు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని ప్రధాన దేవాలయంలో నిర్వహించే విధంగానే అద్భుతంగా, శోభాయమానంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకంగా లైటింగ్, పుష్పాలంకరణలు, భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలకుండా, ఆధ్యాత్మిక వాతావరణం కలిగే విధంగా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని సూచించారు. అంజనేయస్వామి దేవాలయం మెట్ల మార్గంలో నిర్మాణంలో ఉన్న షెడ్ పనులను పరిశీలించి, పనుల అమలు నాణ్యత ప్రమాణాలతో నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. ఈ షెడ్ నిర్మాణానికి దాత అయిన జ్ఞానేశ్వర్ కూడా . ఆయన సేవాభావాన్ని ప్రశంసించి కృతజ్ఞతలు తెలియజేశారు.తరువాత దేవస్థానానికి చెందిన చౌల్ట్రీలను పరిశీలించిన ఆలయ ఈవో వెంకట్రావు గదులలో భక్తుల సౌకర్యం,



శానిటేషన్, పరిశుభ్రత, హైజీన్ వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించారు. గదులలో నీటి గీజర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, పాత మ్యాట్రేసులు, దిండ్లు, ఇతర సౌకర్యాలను తొలగించి కొత్తవాటిని ఏర్పాటు చేయాలని, ప్రతి గది ఎల్లప్పుడూ శుభ్రంగా మరియు ఆరోగ్యకరంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.భక్తుల సౌలభ్యం దృష్ట్యా బస్ స్టాండ్ వద్ద రూమ్ ఎంక్వైరీ కౌంటర్ ఏర్పాటు చేయాలని, నైట్ ఎంక్వైరీ ఆఫీసర్‌ను నియమించాలని ఆదేశించారు , సమర్థవంతమైన శుభ్రత కోసం చౌల్ట్రీలలో వాక్యూం క్లీనర్లను వినియోగంలోకి తేవాలని సూచించారు. గదుల్లో ఏవైనా సమస్యలు లేదా మరమ్మతులు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, రూమ్ ఎంక్వైరీ కౌంటర్‌లో ఫిర్యాదు రిజిస్టర్ నిర్వహించి అందులో నమోదు చేసిన అంశాలను తక్షణమే పరిష్కరించాలని కూడా ఆదేశించారు.ఈ సందర్శన సందర్భంగా ఈఓ సిబ్బందికి కఠిన హెచ్చరిక చేస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, సేవా వ్యవస్థలో నిర్లక్ష్యం అస్సలు ఊరుకోబోమని స్పష్టం చేశారు. శానిటేషన్, పరిశుభ్రత, భక్తుల సౌకర్యాలు మరియు సేవా ప్రమాణాల విషయంలో ఎటువంటి లోపాలు ఉండరాదని అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు.

## అందరికీ సత్వర న్యాయం అందేలా చూస్తా - నూతన జిల్లా ఐదవ అదనపు న్యాయమూర్తి చంద్రశేఖర్ రావు

మిర్యాలగూడ, డిసెంబర్ 09,( ప్రజాజ్యోతి ):మిర్యాలగూడ కోర్టుల సముదాయం లో నూతన జిల్లా ఐదవ అధనపు న్యాయమూర్తిగా కె వి.చంద్రశేఖర్ రావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు జడ్జిగా ఉన్న వారు హైదరాబాద్ కు బదిలీ కాగా ఖమ్మం లో పని చేస్తున్న ఎ డి జె కె వి చంద్రశేఖర్ రావు మిర్యాలగూడకు బదిలీ మీద వచ్చారు.వారికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, మొదటి జూనియర్ సివిల్ జడ్జి ఎమ్. లావణ్య , రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లాయర్లు సాదరంగా స్వాగతం పలికారు.బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులతో పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన జడ్జి కె.వి చంద్రశేఖర రావు మాట్లాడుతూ పాత కేసుల పరిష్కారం లో అడ్వాకేట్లు తనకు సహకరించగలరని కోరారు.బార్ అండ్ బెంచ్ సహకారంతోకక్షిదారులకు సత్వర న్యాయం అందేలా చూస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ అలుగుబెల్లి భూపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు సుండి శ్రీనివాస్ లతో పాటు న్యాయవాదులు కొంక్క వెంకన్న, చిరుమర్రి రఘురామారావు, సకినాల వేలాద్రి,గోదాల వెంకటరెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,గూడూరుశ్రీ నివాస్,పెంటా రెడ్డి, పి.రమణారెడ్డి, మోదాల మల్లేష్,మందసైదులు, ఎల్లయ్య, రాయారపు భాస్కర్,కుమార్ రెడ్డి, కందిబండ శ్రీనివాస్, ఇబ్రహీం,ఏచురి శ్రీనివాస్, కరణం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏడు దశాబ్దాల తెలుగు ప్రజల గుండె చప్పుడు సాగర్ ప్రాజెక్ట్

### రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల జీవన నిధి

### లక్షల మంది శ్రమతో నిర్మించిన ప్రపంచ అతిపెద్ద రాతి కట్టడం


### 22 లక్షల ఎకరాల ఆయకట్టుకు జీవనాడి



నాగార్జునసాగర్ డిసెంబర్ 09 ప్రజా జ్యోతి

నాగార్జున సాగర్ ప్రాజెక్టు కేవలం చరిత్ర తో కాకుండా,ఇది భవిష్యత్తుకు ఒకమార్గదర్శకం1955 డిసెంబర్ 10న పునాది పడిన





నాగార్జున సాగర్ ప్రాజెక్టు 70 ఏళ్లు పూర్తి చేసుకుని గురువారం నాటికి 71వ వసంతంలోకి అడుగుపెడుతోంది,నందికొండ వద్ద కృష్ణమ్మ ఒడిలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగింది.అప్పటి ప్రధాని నెహ్రూ వేసిన పునాది రాయి,నేడు రెండు తెలుగు రాష్ట్రాలకు వెలుగునిచ్చే జలధారగా మారింది,నాడు సాగర్ నిర్మాణాన్ని ఒక యజ్ఞంలా భావించి పూర్తి చేశారు.ఇది కేవలం ఒక ఆనకట్ట కాదు రెండు రాష్ట్రాల వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను బలంగా నిలబెట్టిన గణాంక విజయం,ఏడు దశాబ్దాల పాటు సాగర్ నెరవేర్చిన లక్ష్యాలు ?సాగు,తాగు,విద్యుత్ అవసరాలను తీర్చడంలో సాగర్ ప్రాముఖ్యత స్పష్టమవుతుంది,?ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు.?ఆయకట్టు,కుడి,ఎడమ కాలువల ద్వారా నేరుగా కృష్ణమ్మ జలాలను రాజకీయాలకు అతీతంగా వివాదాలకు తావు లేకుండా సమర్థవంతంగా ప్రణాళికాబద్ధంగా 22 లక్షల ఎకరాలకు సాగునీరు,అందిస్తుంది, సాగర్ అద్భుత నిర్మాణంఅది రాళ్లు,సిమెంట్,ఇసుకతో కట్టిన ఆనకట్ట మాత్రమే కాదు,లక్షలాది మంది శ్రమజీవుల కష్టంతో నిర్మించిన అద్భుత నిర్మాణం,కరువు కోరల్లో చిక్కుకున్న తెలుగు నేలకు ఊపిరి పోసిన సంజీవనిగ మన నాగార్జున సాగర్ ప్రాజెక్టును భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆధునిక దేవాలయం గా అభివర్ణించిన ఈ మహా కట్టడం, అప్పట్లో ఆధునిక యంత్రాలు పెద్దగా లేని ఆ రోజుల్లో సుమారు 50 వేల మందికి పైగా కార్మికులు,ఇంజనీర్లు రేయింబవళ్లు శ్రమించారు.మనుషుల చేతులతో,తట్టలతో మోసి కట్టిన ఈ డ్యామ్ మానవ సంకల్పానికి నిలువెత్తు నిదర్శనం.అన్నపూర్ణకు ఆధారం కుడి,ఎడమ కాలువల ద్వారా నల్గొండ,సూర్యాపేట, ఖమ్మం,కృష్ణా,గుంటూరు,ప్రకాశం జిల్లాల్లోని బీడు భూములను పచ్చని మాగాణులుగా మార్చి అద్భుత పుణ్య దేవాలయంగా ఎర్రిజల్లింది.

# ప్రజా ప్రతినిధులుగా ఉంటేనే గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి

## నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు చేయడంతో పాటు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు ప్రజా ప్రతినిధులుగా ఉంటేనే గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో అన్ని రంగాలలో అభివృద్ధిచెందుతాయన్నారు.అదేవిధంగా బంకాపురం సర్పంచ్ అభ్యర్థి ఉన్నం పెద్ద వెంకటేశ్వర్లు ఉంగరం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.అదేవిధంగా వెనిగండ్ల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కోప్పోలు స్వర్ణలత బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థులు ఉన్నం పెద్ద వెంకటేశ్వర్లు,కోప్పోలు స్వర్ణలత,మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మేరెడ్డి వెంకట్ రాహుల్, మేరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,పసుపులేటి సైదయ్య నాయుడు, యడవల్లి వల్లభ్ రెడ్డి ,మేరెడ్డి వివేక్, మేరెడ్డి వెంకట్ బాబు,ఉన్నం చిన్న వీరయ్య , మాజీ ఎంపిటిసి రాయపాటి పేరయ్య,మాజీ సర్పంచ్ పోలే డేవిడ్,ఎన్ ఆర్ ఐ ఉన్నం సత్యనారాయణ,ఉన్నం శోభా సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఉన్నం వెంకటేశ్వర్లు,చిన్ననారాయణ,గుండా లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మరికొండ గణేష్ ఎంపిక..




అభినందించిన శ్రీ వైష్ణవి కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం..

భువనగిరి.డిసెంబర్ 9(ప్రజాజ్యోతి) జిల్లా కేంద్రంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థి మరికొండ గణేష్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.ఈనెల 13 నుండి 17 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగు 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పోటీలలో జీ అండర్ 17,1500 మీ అథ్లెటిక్స్ లో పాల్గొననున్నారు. మంగళవారం శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం గణేష్ ను అభినందించి మేమెంటో అందజేసి శాలువాతో సన్మానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు.అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ పర్యవేక్షణలో గణేష్ శిక్షణ పొందుతు న్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి మాజీ అధ్యక్షులు బండారి శ్రీనివాసరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**కోదాడ టౌన్, డిసెంబర్ 9 ( ప్రజా జ్యోతి)**

: తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ధీరవనిత సోనియా గాంధీ అని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. సోనియాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా



నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాజకీయాలలో సోనియాగాంధీ కీలక పాత్ర పోషించారని ఎన్నో సవాళ్లను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు. దేశ ప్రధానిగా రెండుసార్లు అవకాశం వచ్చినప్పటికీ పదవిని త్యాగం చేసిన మహనీయురాలని అన్నారు. సోనియాగాంధీ చొరవతోటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని గుర్తు చేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, బషీర్, మునావర్, కందుల కోటేశ్వరరావు, చింతలపాటి శ్రీను, పాలూరి సత్యనారాయణ, గంధం యాదగిరి, షఫీ, కట్టే బోయిన శ్రీను, సూర్యనారాయణ,అజీమ్, రమేష్, రవి నాయక్ మదర్, దేవమణి బాజన్ శమీ గంధం పాండు సత్యనారాయణ సైదిబాబు, జనార్ధన్ పుల్లయ్య శైలజ బాబా దాసు ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తుతు హామీల వర్షం- మార్లగడ్డ క్యాంపు సర్పంచ్ అభ్యర్థి ఉమ్మడి వెంకటరమణ రెడ్డి

**నిడమనూరు,డిసెంబర్ 09(ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని మార్లగడ్డక్యాంపు గ్రామ పంచాయతీలో ఉన్న పలుసమస్యలను పరిష్కరించడంలో ముందుంటామని మార్లగడ్డ క్యాంపు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉమ్మడి వెంకటరమణ రెడ్డి హామీ ఇచ్చారు.అదేవిధంగాఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తూ హామీల వర్షం కురిపిస్తున్నారు.గ్రామంలో ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ఒక అద్భుతమైన హామీలను ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఉమ్మడి వెంకటరమణ రెడ్డి ఉంగరం గుర్తుపై అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే.. మార్లగడ్డక్యాంపు గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ఉంచుతానని హామీ ఇచ్చారు .శక్తివంతమైన ఎన్నికల మేనిఫెస్టోను గ్రామాభివృద్ధికి కృషి చేస్తాను.కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి





ఉమ్మడి వెంకటరమణ అన్నారు.నా మొదటి ప్రాధాన్యత..ఉంగరం గుర్తుపై అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే.. 1. అర్హులైన ప్రతి ఒక్కరికీ గ్రామ సభ ద్వారా పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందేలా కఠిన చర్యలు తీసుకుంటాను. 2. గ్రామంలోని పాత రహదారులన్నింటిన్నిటిని పూర్తిగా మరమ్మతు చేసి, అవసరమైతే కొత్త రహదారులను నిర్మించే దిశగా ముందుకు వెళ్తాను. 3. గ్రామంలోని ప్రతి వీధికి సోలార్ ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసి చీకటి లేని గ్రామాన్ని నిర్మిస్తాను. 4. శుభ్రమైన పరిసరాల కోసం ఆధునిక డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తాను. 5. గ్రామ పంచాయతీకి మార్చురీ బాక్స్ ను స్వయంగా విరాళంగా అందిస్తాను. 6. నీటి నిల్వలు ఉండ కుండా ప్రతి వీధికి పక్కా డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా అమలు చేస్తాను. 7. ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చేస్తాను. 8. కేంద్ర ప్రభుత్వ నిధులను పూర్తిగా గ్రామాభివృద్ధి కోసం వినియోగిస్తాను- రూపాయి కూడా వృథా కాకుండా చూస్తాను. 10.ప్రభుత్వ పాఠశాలలలో డిజిటల్ క్లాస్?మ్స్ ఏర్పాటు చేసి మన పిల్లలు ఆధునిక విద్య పొందేలా చేస్తాను. 11.గ్రామ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలను పెంచుతాను. 12.యువత కోసం క్రీడా మైదానాల అభివృద్ధి. స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, గ్రామస్థాయి క్రీడా పోటీలు నిర్వ హిస్తాను13.పోటీపరీక్షల పుస్తకాలు, స్టడీ రూమ్స్, ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తాను. –ఆరోగ్యం ఒ స్వచ్ఛత...ప్రతి నెలా గర్భిణీలు, వృద్ధులు, పిల్లల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహిస్తాను. 2. మలేరియా, డెంగ్యూ నిర్మూలన కోసం రెగ్యులర్గా పురుగుమందు పిచికారీ చేపడతాను. 3.గ్రామ స్వచ్ఛత కార్యక్రమాలను ప్రతి వారం తప్పనిసరిగా నిర్వహిస్తాను.–వ్యవసాయం ఒ రైతుల సంక్షేమం... 1. అసైన్డ్ / పోడు భూములకు పట్టాలు అందించడానికి కృషిచేస్తాను. 2. రైతులకు ఉచిత పంట సలహా కేంద్రం ఏర్పాటు. 3. ఎంజి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా పంట భూములకు రోడ్ల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు. 4. బోర్లు, కాలువలు, చెక్ డ్యామ్ ల మరమ్మత్తు–నిర్మాణానికి ప్రాధాన్యత.5 పశువైద్య క్యాంపులు, పశుగ్రాసం సబ్సిడీ కోసం కఠిన కృషి.6ఒక రూపా యికే స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందిస్తాను.7.మహిళల అభివృద్ధి మహిళా సంఘాలకు నిధులు, రుణాలు అందేలా చొరవ. 8.వృద్ధులు ఒ దివ్యాంగులకు సేవలు పింఛన్ల పంపిణీకి పూర్తిగా పారదర్శక విధానం. కొత్త దరఖాస్తులు ప్రతినెల స్వీకరణ. 9 దివ్యాంగు లకు వీల్చైర్లు, ట్రైసైకిళ్లు ఇప్పించడానికి కృషి. 10.వృద్ధుల ఆరోగ్య పరీక్షా శిబిరాలను నియమితంగా నిర్వహిస్తాను.–పారదర్శక పాలన – మీ ప్రతి రూపాయి విలువైనది.. 1. ప్రతి నెలా గ్రామ సభ నిర్వ హణ– మీ అభిప్రాయం ముఖ్యం. 2. ఖర్చుల వివ రాలన్ని గ్రామ నోటీస్ బోర్డులపై స్పష్టంగా ప్రదర్శి స్తాను. 3. ప్రజల సమస్యల గురించి చెబుతారు నేను పరిష్కరిస్తాను.–ఉద్యోగ ఒ ఆదాయ మార్గాలు1. స్వయం ఉపాధి గ్రూపులకు లోన్లు, సబ్సిడీలు అందేలా కృషి. 2. గ్రామంలో ప్రతి ఇంటికి రెండు మొక్కలు గ్రీన్ గ్రామ కార్య క్రమం. 3.ప్లాస్టిక్ వాడకం తగ్గించే దిశగా కఠిన చర్యలు. 4. గ్రామంలో ప్రత్యేక శుభ్రత డ్రైవ్ లు ? పచ్చదనం, పరిశుభ్రత మా లక్ష్యం.నాకు అవకాశం ఇవ్వగలరని మార్లగడ్డక్యాంపు గ్రామ ప్రజలను వేడుకుంటున్నాను.

# యాదవులు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో ముందుండాలి - జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు యాదవ్

**మిర్యాలగూడ, డిసెంబర్ 09,( ప్రజాజ్యోతి ):**

యాదవులంతా ఐకమత్యంగా ఉండి అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణానికివిచ్చేసిన ఆయనను మిర్యాలగూడ యాదవ సంఘం భవనంలో అఖిల భారత యాదవ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు మెండే యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేకల రాములు యాదవ్ మాట్లాడుతూయాదవులంతా ఐకమత్యంగా ఉండి విద్య, రాజకీయ, ఆర్థిక రంగాలలో ముందంజలో ఉండాలని కోరారు. మిర్యాలగూడ యాదవ సంఘం నాయకులను అభినందించారు, ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చింతలచెరువు లింగయ్య యాదవ్, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, , సర్నాల వెంకన్న యాదవ్,చేగొండి మురళీ యాదవ్,కొత్రపిడత లింగరాజు యాదవ్,దారం మల్లేష్ యాదవ్,కంచు గట్ల లింగయ్య యాదవ్ , పిన్న బోయిన శ్రీనివాస్ యాదవ్,డాక్టర్ రమాదేవి యాదవ్ లు పాల్గొన్నారు.



# సర్పంచ్ అభ్యర్థి గా బ్యాట్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తోఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతా సర్పంచ్ అభ్యర్థి నానం కృష్ణ

**భువనగిరి,డిసెంబర్ 9(ప్రజాజ్యోతి)**



భువనగిరి మండలం,బండ సోమారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నానం కృష్ణ బ్యాట్ గుర్తుకు ఓట్లు,వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఓటర్ల ను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బండ సోమారం గ్రామాన్ని ఆదర్శ గ్రామం గాతీసుకొని పైలేట్ ప్రాజెక్టు కింద బండ సోమారం గ్రామంలో అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేశామని అన్నారు.అదే విధంగా సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రేషన్ కార్డులు,ఉచిత విద్యుత్ అందించామని అన్నారు. సర్పంచ్ గా నానం కృష్ణ సీరియల్ నెంబర్ 3బ్యాట్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. మిగిలిన పనులను కూడా త్వరలో జరుగుతాయని అన్నారు.అదే విధంగా సర్పంచ్ అభ్యర్థి నానం కృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో ఊర్లో అన్ని పనులు చేస్తానని ఊరిని ఆదర్శ గ్రామం గా దిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి నానం కృష్ణ ఎన్నికల ప్రచారం లో ఓటర్లను కోరారు.బండ సోమారం ఇంచార్జ్ ఎండీ మజహర్, చల్లగురుగుల రఘు బాబు మాట్లాడుతు,ఎమ్మెల్యే గెలిచిన నాటి నుండి భువనగిరి నియోజకవర్గం లో ఎన్నో సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు కుల మతా లకు అతీతంగా అందజేశారని అన్నారు.నానం కృష్ణ బ్యాట్ గుర్తు సీరియల్ నెంబర్ 3పై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ప్రచారం లో గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

# పుట్టబోయే ఆడబిడ్డలకు రూ. 10 వేలు: ద్వారకుంట అభ్యర్థి హామీ



**కోదాడ టౌన్, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):**

?కోదాడ మండలం ద్వారకుంట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చౌడం వెంకటరామయ్య ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఆడపిల్లలను కన్న తండ్రిగా తానను ఎన్నికల్లో ఆశీర్వదిస్తే, గ్రామంలో పుట్టే ప్రతి ఆడబిడ్డకు పెండ్లి కానుకగా రూ. పది వేల ఫిక్స్డ్ డిపాజిట్ చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఉపాధి హామీ కూలీలకు సొంత ఖర్చులతో రవాణా ఏర్పాటు చేస్తానని అదేవిధంగా గ్రామాన్ని పెద్దలందరి సహకారంతో సలహాలు, సూచనలు తీసుకుంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు పారదర్శకమైన పాలన అందిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తూ ఓటర్లను తనను ఈ ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఎన్నికల ఖర్చుపై అభ్యర్థులకు అవగాహన సదస్సు



గుండాల, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి):స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు నియమాలు, లెక్కలు, చట్టపరమైన నిబంధనలపై అవగాహన కల్పించేందుకు గుండాల మండల కేంద్రంలోని శ్రీ వాసవి గార్డెన్‌లో బుధవారం సదస్సు నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు.సర్పంచ్, వార్డు మెంబర్ పదవులకు పోటీ చేయనున్న అభ్యర్థులు తప్పనిసరిగా సమయానికి హాజరై మార్గదర్శకాలను తెలుసుకోవాలని కోరారు.అభ్యర్థుల ప్రచార ఖర్చులు, లెక్కలు సమర్పణ,కోడ్ ఉల్లంఘనలపై చట్టపరమైన చర్యల వివరాలు సదస్సులో ప్రత్యేకంగా వివరించబడనున్నాయి.

# అమ్మలా అందరికీ అందుబాటులో ఉంటాప్రజా సేవకు సిద్ధమంటున్న సర్పంచ్ అభ్యర్థి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్రిమోట్ గుర్తుకు ఓటెయ్యండి అభివృద్ధి చేసి చూపిస్తా

మునగాల డిసెంబర్ 09(ప్రజా జ్యోతి)అమ్మలా అందరికీ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మునగాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ తెలిపారు. ఆమెకు కేటాయించిన రిమోట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించవలసిందిగా గ్రామ ప్రజలను కోరారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో మునగాల గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అభ్యర్థి



తెలిపారు. గ్రామాన్ని పతాక స్థాయిలో అభివృద్ధి చేయడం తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.ప్రజా సేవకు సిద్ధమై, ప్రతి వార్డు?గడపగడపకు చేరుకుంటూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నట్లు ప్రమీల శ్రీనివాస్ వెల్లడించారు.

# ఇకనుంచి మహిళలే వేడుక చేస్తారు ఈవెంట్ మేనేజ్మెంట్ పై ఆరుగురికి శిక్షణ పూర్తి

**ఆలేరు డిసెంబర్ 9 ప్రజా జ్యోతి**

ఏ రంగంలోనైనా సమర్ధవంతంగా ఏకాగ్రతతో కర్తవ్యాన్ని నిర్వహించడంలో మహిళల తెలివే వేరు. మహిళలను ప్రభుత్వం వివిధ రూపాల్లో ప్రోత్సహిస్తూ బాసటగా నిలుస్తుంది. ఈవెంట్ మేనేజ్మెంట్ రంగంలోనూ విరు అడుగు పెట్టడం విశేషం. ఇందిరా మహిళా శక్తి కింద యాదాద్రి భువనగిరి జిల్లాకు ఆరు గురుకి నవంబర్ 27 నుంచి డిసెంబర్ ఒకటి వరకు హైదరాబాదులో ఎన్ఐటీలో ఈవెంట్ మేనేజ్మెంట్ బై ఇచ్చిన ఖర్ఫీదును విజయవంతంగా చేసుకున్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు అనిత ,విజయలక్ష్మి, కవితా, కుమారి, లక్ష్మి ,జోత్స లకు నిర్దేశిత రంగంలో నిపుణులతో శిక్షణ ఇచ్చారు. వీరంతా యూనిటీగా పనిచేయనున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ ప్రస్తుతం వారికి రుణాలు ఇప్పిచ్చేందుకే గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు యత్విస్తున్నారు. కలెక్టర్ హనుమంతరావు సూచన మేరకు ప్రభుత్వ కార్యక్రమాల నివారణను వీరికి అప్పజెప్పనున్నారు. ఆరుగురు సభ్యులను ఓ కేంద్రంగా ప్రోత్సహిస్తామని డి ఆర్ డి ఓ నాగిరెడ్డి అన్నారు. వచ్చిన లాభాలను సమానంగా పంచుకుంటారన్నారు.

# అధికార పార్టీకి ఓటేయండి రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి

**ఆలేరు డిసెంబర్ 9 ప్రజా జ్యోతి**

గ్రామం అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీకి ఓటు వేయాలని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామంలో ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొని ర్యాలీ నిర్వహించి విలేకరు సమావేశంలో వారు మాట్లాడుతూ అధికార పార్టీకి ఓటు వేస్తే గ్రామం అభివృద్ధి జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న గ్రామంలో అనేక పరులు చేశామన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కంథీ మధు ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి, నాయకులు శివశంకర్, నాగరాజు , ఉదయ్, అనిల్, నరసింగరావు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు



## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుమారస్వామి



**ఆలేరు డిసెంబర్ 9 ప్రజా జ్యోతి**

స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన గ్యార కుమారస్వామి ఉంగరం గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానాని ఓటర్లను వేడుకున్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించి ముందుగా ర్యాలీ వీధి వీధినా తిరిగి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు లేకుండా చేస్తానన్నారు యువతకు మంచి అవకాశం కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జాంగిర్, మాజీ ఎంపిటీసీ పిక్క శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పద్మ యాదిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లతా రమేష్ గౌడ్, నాయకులు సుంకరి విక్రమ్, మంత్రి మహేష్, సిద్ధారెడ్డి, బయన్న, శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, ప్రకాష్ రెడ్డి, నల్ల సంపత్, పాల్గొన్నారు.

## గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించండి..టిఆర్ఎస్,బిజెపి బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి

**రామన్నపేట,డిసెంబర్ 9 ప్రజా జ్యోతి**

ఒక్కసారి అవకాశం ఇచ్చి గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించి గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని బిజెపి,బీఆర్ఎస్ బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం గ్రామంలో ఇంటింటికి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి భారీ మెజారితే గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తానని, సేవ చేసే అవకాశాన్ని తన కల్పించాలని ప్రజలకు విన్నపించారు. గ్రామంలోని యువతకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి తనను భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. మీ గ్రామ బిడ్డగా సేవ చేసే భాగ్యాన్ని



కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పున్న వెంకటేష్, ఏళ్ల సంజీవ రెడ్డి, రాపోలు స్వామి, గంజి శ్రీనివాస్, పున్న దశరత, రాపోలు విశ్వనాథం, అప్పం వెంకటేష్, పగుడాల లక్ష్మి, సింగం నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల్ని మా ఇంటి సమస్యగా తీరుస్తా గ్రామాభివృద్ధికి మా కుటుంబం అంకితం అవినీతి రహిత పారదర్శక పాలన మా లక్ష్యం నారాయణపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అట్టూరి పుష్పావతి నాగేందర్ రెడ్డి

**..నడిగూడెం , డిసెంబర్ 9, ప్రజా జ్యోతి**




మండల పరిధిలోని నారాయణపురం (కోడిపుంజులగూడెం) గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల మధ్యన అట్టూరి పుష్పావతి నాగేందర్ రెడ్డి ప్రచారం పురోగమిస్తున్న వేళ, ఆమె ప్రజలతో మాట్లాడిన విధానం గ్రామ రాజకీయాల్లో కొత్త చైతన్యాన్ని నింపింది. ప్రజా సేవే మా లక్ష్యం, గ్రామ అభివృద్దే మా ధ్యేయం అని ఆమె స్పష్టం చేస్తూ, గ్రామం కోసం తమ కుటుంబం ఏ రోజైన అందుబాటులో ఉంటుందని, ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి మార్గదర్శకురాలైన ఉత్తమ్ పద్మావతి బలపరిచి, గ్రామ ప్రజల ఆశీస్సులతోనే ఈ ఎన్నికల రంగంలో ముందుకు వచ్చామని, ఈ పోటీ వ్యక్తిగత పరమైనది కాదని, పూర్తిగా ప్రజల సేవకే అంకితం చేసిన బాధ్యత అని తెలిపారు. గ్రామాన్ని జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చి లక్ష్యంతో పనిచేస్తామని చెప్పిన పద్మావతి నాగేందర్ రెడ్డి, మా గ్రామంలో ఎక్కడ సమస్య ఉన్న అది మా ఇంటి సమస్య అని ప్రజల కేక వినగానే స్పందించడం మా కుటుంబం సంస్కృతి అంటూ అవినీతి లేని పాలన, పారదర్శక వ్యవస్థ, ప్రజానీధుల సమర్థ వినియోగం, ఇవి మాటలు కాదు, నా కార్యచరణగా ఉంటుందని ప్రజలకు భరోసనిస్తూ ధైర్యంగా చెప్పారు. పల్లెల్లో పెరుగుతున్న మౌలిక సమస్యలను పూర్తిగా అధ్యయనం చేసి వాటికి శాశ్వత పరిష్కారాలు అందించే ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేసినట్లు వెల్లడించారు. శుద్ధమైన త్రాగునీరు, గ్రామంలోని అంతర్గత రహదారుల అభివృద్ధి, స్వచ్ఛత కార్యక్రమాల బలోపేతం, పేద కుటుంబాలకు సంక్షేమం, మహిళల శక్తి కరణ, యువతకు ఉపాధి అవకాశాలు, వృద్ధులకు గౌరవం, ఈ అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని పనిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల నమ్మకం మా బలమని, మీరు ఇచ్చే ఒక్క ఓటు నాకర్థవ్యాన్ని మరింత బలపరుస్తుందని. మీ పక్కింటి ఆడపడుచుగా, మీ ఇంటిలో మీ బిడ్డగా, మీ ఊరి కోడలిగా, మీ సేవకురాలుగా ఈ బాధ్యతను స్వీకరిస్తానని తెలిపారు. నారాయణపురాన్ని, జిల్లాలోని కాక తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా నిలిపేందుకు రాత్రి భవన్లో పనిచేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఆమె మాట్లాడుతున్న ప్రసంగం శైలి, మాటల్లోరి నమ్మకం, గ్రామ భవిష్యత్తుపై చూస్తున్న దృష్టి ప్రజల్లో విస్తృత ఆదరణ పొందుతున్న నేపథ్యంలో, ఈ ఎన్నికల్లో అభివృద్ధిపై ఆధారపడిన ప్రజాస్వామిక పోరాటం మరింత ఆసక్తి రేకిస్తుందని తెలిపారు.

## సాయి నాధుని 19వ వార్షిక ఉత్సవాలు

**గుండాల,డిసెంబర్09 (ప్రజా జ్యోతి)**

:గుండాల గ్రామంలోని శ్రీ సాయి నాధుని ఆలయంలో 19వ వార్షిక ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు,హోమాలు,పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 17వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు అభిషేకం,అర్చన, మంటపారాధన నిర్వహించబడుతుంది. అలాగే మధ్యాహ్నం 3 గంటలకు రుద్రాభిషేకం, హోమ కార్యక్రమం చేపడతామని కమిటీ సభ్యులు తెలిపారు డిసెంబర్ 18వ తేదీ గురువారం ఉదయం 5.30



నిమిషాలకు అభిషేకం, అర్చన,హోమం, మధ్యాహ్నం 1 గంటకు పూర్ణాహుతి,ఆశీర్వచనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం భక్తులకు విశేష అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సాయినాధుని అనుగ్రహం పొందాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమం"దాతల సహకారంతో నిర్వహించబడుతుందని, "దాతలు ముందుగా తమ సహకారం తెలపవలసిందిగా కోరారు.

## పోచంపల్లిలో "ఈతీజీబీట ఐజీ ఈబీశ్రీశ్రీ ాబినీజూ" సైబర్ అవగాహన సదస్సు - విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించిన ఎస్.ఐ భాస్కర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి)**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సైబర్ నేరాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పోచంపల్లి ఎస్.ఐ భాస్కర్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి నిర్వహించారు. సైబర్ మోసాలు రోజులాగే పెరుగుతున్న నేపథ్యంలో యువత డిజిటల్ ప్రపంచంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్.ఐ విద్యార్థులకు సూచించారు."ఈతీజీబీట ఐజీ ఈబీశ్రీశ్రీ ాబినీజూ" పేరుతో జరిగిన ఈ కార్యక్రమంలో, సైబర్ నేరస్తులు ఉపయోగిస్తున్న వివిధ మోసపూరిత పద్ధతులు, సోషల్ మీడియాలో పాటించాల్సిన జాగ్రత్తలు, అనుమానాస్పద లింకులు, ఫేక్ జాబ్స్, లాటరీ స్కాములు, ఓటీపీ మోసాలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మోసానికి గురైన వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయడం ఎంత ముఖ్యమో ఎస్.ఐ వివరించారు. సమయానికి ఫిర్యాదు చేస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కూడా విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలకు గురికాకుండా ఉండేందుకు ప్రత్యేకంగా రూపొందించిన సైబర్ భద్రత ప్రతిజ్ఞను విద్యార్థులందరితో చేయించారు. "వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు ఎవరికీ చెప్పం, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయం, బాధ్యతాయుతంగా సోషల్ మీడియా ఉపయోగిస్తాం" వంటి ముఖ్య అంశాలు ఈ ప్రతిజ్ఞలో భాగంగా విద్యార్థులు ఘనంగా శపథం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీను, రాజశేఖర్, లలిత, అంకిత, కళాశాల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా విజయ్ దివస్

## తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మిర్యాలగూడ, డిసెంబర్ 09,( ప్రజాజ్యోతి ):**

పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విజయ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.తెలంగాణ తల్లి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే  నల్లమోతు భాస్కర్ రావు పాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దీక్షానుసారం అప్పటి యు పి ఎ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తునట్లు పార్లమెంట్ లో ప్రకటించిన రోజున,కెసిఆర్ ఆమరణ దీక్షా విరమించిన రోజు  గా







పేర్కొంటూ బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు దీక్ష దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నవంబర్ 29 న దీక్షా దివస్ కార్యక్రమం ఎలాగైతే విజయవంతం చేసారో అలాగే నేటి విజయ్ దివస్ కార్యక్రమాన్ని కూడా దిగ్విజయం చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలియజేసారు.ఆనాడు కెసిఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంబించినప్పుడు అందరు అవహేళన చేశారన్నారు.ఈ బక్కపలచటి మనిషితో తెలంగాణ రాష్ట్రం ఎక్కడ వస్తుందని నవ్వారు, కాని కెసిఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో నవంబర్ 29 న చేపట్టిన దీక్షతో యావత్ భారత దేశాన్ని కదిలించి తెలంగాణ వైపు చూసే విధముగా చేసి అప్పటి కేంద్ర ప్రభుత్వం మేడలు వంచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసే విధముగా కేసీఆర్ కృషి చేసారన్నారు. తెలంగాణ రాష్ట్ర0 వచ్చిందంటే కేవలం కెసిఆర్ దీక్ష మాత్రమే కారణమన్నారు. అనంతరం బారాస కార్యాలయం నుంచి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, మాజీ జెడ్పి కొ-ఆప్షన్ మెంబర్ ఎండి.మోశిన్ అలీ, అన్నబీమొజు నాగార్జున చారి, బారాస రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్ధ, ఎండి.మగ్దుం పాషా, ఎండి.ఇలియాస్ ఖాన్, సీనియర్ మహిళా నాయకురాలు ఎండి.షెహనాజ్ బేగం, పెద్ది శ్రీనివాస గౌడ్, ఎండి.షోయబ్, పెండ్యాల పద్మ, కోదాటి రమా, పెరుమాళ్ళ ధనమ్మ, చిత్రం ఉమా, పాలుట్ల బాబయ్య,సాదినేని శ్రీనివాస రావు,బల్లెం అయోధ్య, తిరుమలగిరి వజ్రం,పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, లింగంపల్లి చీరంజీవి, పశ్యా శ్రీనివాస రెడ్డి, పునాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కు పిండి బాకీ వసూలు చేయాలి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆలేరు డిసెంబర్ 9 ప్రజా జ్యోతి**

మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తానన్న మాట సీఎం రేవంత్ రెడ్డి తప్పడని రెండు సంవత్సరాలు పేరుమీద ఒక మహిళకు 50 వేల రూపాయలు అప్పు ఉన్నాడని అది తీర్చాలంటే మహిళలు నా వెనకాల ఉంటే రేవంత్ రెడ్డి ముక్కు పిండి బాకీ పైసలు వసూలు చేస్తానని మాజీ  ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదాద్రి




భువనగిరి జిల్లా ఆలేరు మండలం సారాజిపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ గ్రామంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న గ్రామంలో తట్టెడు మట్టి కూడా పోయలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించి మహేందర్ కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. అధికారంలో లేకున్నా మీ వెంబడి ఉండి గ్రామంలో అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ్ నరసయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ మహేందర్, మాజీ ఎంపీటీసీ మాదాని ఫిలిప్స్, పాసికంటి శ్రీనివాస్, మొరిగాడు శ్రీనివాస్, కావ్య, శనిగారం రవి, రమ్య సుధీశ్వర్, రజిని, తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తాం

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యంవిడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు ,రేషన్ కార్డులు మంజూరు

నాంపల్లి, డిసెంబర్,09(ప్రజా జ్యోతి):నాంపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చివరి రోజు మండలంలోని నరసింహుల గూడెం ,రాందాస్ తండా, పెద్దాపురం, నాంపల్లి, తిరుమలగిరి, కేతపల్లి, తుంగపాడు, మల్లపురాజు పల్లి, టి పి గౌరారం, వడ్డేపల్లి, నాంపల్లి పట్టణ కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండలంలో గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులను గెలిపించాలని ఎమ్మెల్యే అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యతగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. విద్య పరంగా పాఠశాలలు, వైద్య పరంగా 30 పడకల ఆసుపత్రి నిర్మాణం, డిగ్రీ కళాశాలను ఏర్పాటు, బస్ స్టేషన్, అంతర్గత రోడ్ల నిర్మాణం, విద్యుత్ సమస్యల పరిష్కారం, త్రాగునీటి సమస్య పరిష్కారం, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన వంటి పనులు చేపడుతామని తెలిపారు. నాంపల్లి మరో 100 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. నాంపల్లి రూపురేఖలను మార్చి, అభివృద్ధి చేసి చూపిస్తామని ఎన్నికల ప్రచారంలో పలు హామీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కుంభం కృష్ణారెడ్డి, నాంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పూల వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఏవి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, గజ్జెల శివారెడ్డి, శీలం జగన్మోహన్ రెడ్డి, పానగంటి వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య గౌడ్,మండల నాయకులు ఎస్.కె చాంద్పాషా, దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, గణేష్, స్థానిక, పలు గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు వార్డు మెంబర్ల అభ్యర్థులు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రథమ భూదాత రామచంద్రారెడ్డి 40వ వర్ధంతి

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి)**

ప్రథమ భూదాత రామచంద్రారెడ్డి గారి 40వ వర్ధంతి వేడుకలు భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని వినోబా మందిర ఆశ్రమంలో భూదాత రామచంద్రారెడ్డి సేవా సమితి అధ్యక్షులు పోతగళ్ళ దానయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పెద్దల చక్రపాణి, గౌరవ సలహాదారులు గునుగంటి మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఇబ్రహీంపట్నం అంజయ్య, ప్రధాన కార్యదర్శి కరగల్ల కుమార్, కోశాధికారి మోటే రాజు, గౌరవ సభ్యులు చేరాల చిన్న నరసింహ, పెద్దల సుధాకర్, కుక్క స్వామి, మూటపురం రవి తదితరులు పాల్గొని భూదాతకు ఘనంగా నివాళులు అర్పించారు.



# ప్రజా సేవకు అంకితం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పైళ్ళ చందన వెంకటరెడ్డి



రామన్నపేట,డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఇస్కిల్ల సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పైళ్ళ చందన వెంకటరెడ్డి బ్యాట్ గుర్తుకు ఓటేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మంగళవారం నాడు పార్టీ కార్యకర్తలతో కలిసి 4,5,6 వార్డులలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.తనను ఆశీర్వదించి గ్రామ ప్రజలు ఒకసారి సర్పంచ్గా అవకాశం కల్పించాలని కోరారు. తాను ఎన్నికైతే, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవకురాలిగా ఇస్కిల్ల గ్రామ ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు



రామన్నపేట డిసెంబర్ 9 ప్రజా జ్యోతి

రామన్నపేట పట్టణ కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలో కాంగ్రెస్ మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేయడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్ కుమార్, కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గరికె సత్యనారాయణ గారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, సింగరాజు యశ్వంత్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రచారంలో ముమ్మారంగ గరిక సత్యనారాయణ.

రామన్నపేట డిసెంబర్ 9 ప్రజా జ్యోతి.రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కురుమ సంఘం నుండి క్రిస్టియన్ కాలనీ మరియు ఎంప్లాయీస్ కాలనీలో ప్రచారం నిర్వహించిన సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గరికె సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి ,బాలగోని మల్లయ్య ,వీరమల్ల వెంకటయ్య, ఊట్కూరి భగవంతు, గంగాపురం యాదయ్య ,సిహెచ్ మల్లేష్, వుట్కూరి కృష్ణ , రమేష్ ,ఐలాపురం నరసింహ, ఊటుకూరు శంకర్ ,పల్లె మల్లేష్, గంగాపురం నవీన్, ఊట్కూరి శివ ,తదితరులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ ను వీడి.. సొంత గూటికి చేరిన పెద్దాయన

## జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన పికెఆర్





దామరచర్ల, డిసెంబర్ 09,( ప్రజాజ్యోతి ):

మండల కేంద్రమైన దామరచర్లకు చెందిన సీనియర్ నాయకుడు పడిగపాటి కోటిరెడ్డి బి ఆర్ ఎస్ పార్టీని వీడి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే వుంటూ పార్టీ కోసం సుదీర్ఘకాలం పనిచేశారు కోటిరెడ్డి. గతంలో పిఏసిఎస్ చైర్మన్ గా, నీటి సంఘం చైర్మన్ గా రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీలో జానారెడ్డి తో పాటు సమకాలీన రాజకీయాల్లో కురువృద్ధుడు గా ఉన్న కోటి రెడ్డి గత ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా చివరి నిమిషంలో టిఆర్ఎస్ పార్టీలో చేరి పోటీలో నిలవడంతో గ్రామంలో తీవ్ర వ్యతిరేఖత వ్యక్తమై ఓటమిపాలయ్యారు. నాటినుండి బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నప్పటికీ, కొంతకాలంగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. కాగా కాంగ్రెస్ పెద్దలు కుందూరు జానారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిల సమక్షంలో మంగళవారం చర్చలు జరిపి తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. తిరిగి ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడంతో స్థానిక సంగ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి గెలుపు మరింత సానుకూలమయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. కామ కాంగ్రెస్ పార్టీకి పేరు మోసిన పెద్ద నాయకుడు లేకపోవడంతో పీకేఆర్ రాకతో ఆ లోటు భర్తీ అవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# కేంద్ర ప్రభుత్వమైన బిజెపి మద్దతిచ్చిన సర్పంచ్ అభ్యర్థి కోయ మధు



రాజాపేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి) దాతల సహకారంతో రాజపేట పట్టణ కేంద్రంలో మృతి చెందిన 170 పేద కుటుంబాలకు ఇప్పటివరకు మనోధైర్యాన్ని అందించి సాయం చేసి, అనేకమంది అభాగ్యులకు అండగా నిలిచేందుకు ధైర్యాన్ని ఇచ్చిన ప్రజలు సర్పంచిగా ఆశీర్వదిస్తే మరిన్ని నిస్వార్థ సేవలు, అభివృద్ధి పనులు చేస్తానని కేంద్ర ప్రభుత్వ సహకారంతో మరింత అభివృద్ధి గ్రామాన్ని చేస్తానని బిజెపి సర్పంచి అభ్యర్థి కోయ మధు హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రజలకు అనేక సమస్యలు ఉన్నాయని శాశ్వత పరిష్కారం కోసం గెలిచిన వెంటనే కృషి చేస్తానని అన్నారు. అర్హులందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందేందుకు వెంటనే కార్యాచరణ రూపొందిస్తానని కోయ మధు అన్నారు. ఎన్నికల గుర్తు కత్తెరపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రజల వ్యక్తిగత సామాజిక అవసరాల పరిష్కారం వెంటనే చేపట్టనున్నట్లు కోయమధు తెలిపారు. సర్పంచ్ గెలిచిన తర్వాత ఐదు సంవత్సరాల వేతనాన్ని అంగన్వాడి కేంద్రాలకు గ్రంథాలయ అభివృద్ధికి ప్రభుత్వ ఆసుపత్రి నిరుపేద విద్యార్థులకు వృద్ధుల సహాయార్థం ఖర్చు చేస్తానన్నారు. బంగారు బంగారు తల్లి పథకంతో కొట్టిన ప్రతి పేదింటి బిడ్డకు 2,శ్రీ16లు చెల్లిస్తానని ప్రభుత్వాసుపత్రిలో 24 గంటలు డాక్టర్ ఉండేలా అంబులెన్స్ సదుపాయం కల్పిస్తానని రాజపేటలో కళాశాల ఏర్పాటు జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల రాజాపేటకు తరలింపు బస్టాండ్ అభివృద్ధి చెరువులను నీటితో నింపే కార్యాచరణ పూర్తి సిమెంట్ కరెంటు స్తంభాల ఏర్పాటు కుక్కలు పందులు కోతుల వీధి కుక్కల బెడద పరిష్కారం వ్యాయామశాల ఓపెన్ జిమ్ క్రీడా సామాగ్రి పంపిణీ , స్మశాన వాటిక ఏర్పాటు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 6 లందరికీ లబ్ధి రేషన్ కార్డులు ఉజ్వల గ్యాస్ పెన్షన్ల మంజూరి కి కృషి చేస్తానన్నారు. నిస్వార్థంతో దశాబ్ద కాలానికి పైగా గ్రామ ప్రజల సేవలను నిర్వహిస్తున్న తనను ఆశీర్వదిస్తే రాజపేట ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని కోయ మధు చెప్పారు. స్వార్థపరులకు ఓటు వేసి గ్రామ అభివృద్ధి నిరోధకులుగా, ప్రజలకు సమస్యలు తెచ్చి పెట్టేలా ఓటు వేయవద్దని, కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించి గ్రామ సంక్షేమం లో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని ఆయన చెప్పారు.

# ఆశీర్వదించండి? అభివృద్ధి చేస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి స్పష్టం

మునగాల డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి):హస్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వేట నాగలక్ష్మి శివాజీ ప్రజలను కలుసుకుంటూ గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తానని తెలిపారు. గ్రామ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని టూత్ పేస్ట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్లను కోరారు.తమ అభ్యర్థిత్వాన్ని ఆశీర్వదించాలని, అభివృద్ధి పథంలో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించాలని గ్రామస్థులను కోరారు.గ్రామాభివృద్ధిపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకువస్తున్న ఆమె ప్రచారం స్థానికంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది.



### గ్రామాలు అభివృద్ధి నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

హాలియా,డిసెంబర్9(ప్రజా జ్యోతి)అధికార పార్టీకి చెందిన సర్పంచ్ వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం మండలంలోని హజారిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వార్డు మెంబర్ల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు చేయడంతో పాటు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.



గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు ప్రజా ప్రతినిధులుగా ఉంటేనే గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు కుంటి గొర్ల శ్రీనివాస్ యాదవ్,నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి,రామకృష్ణ పాల్గొన్నారు.

# ప్రజా సేవకు సిద్ధమంటున్న సర్పంచ్ అభ్యర్థి కేశరాజు సంధ్య శ్రీనివాస్ -రిమోట్ గుర్తుకు ఓటెయ్యండి... అభివృద్ధి చేసి చూపిస్తా-అమ్మలా అందరికీ అందుబాటులో ఉంటా...

**నిడమానూరు,డిసెంబర్ 09(ప్రజా జ్యోతి)**

:అమ్మలా అందరికీ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని నిడమానూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శేషు రాజు సంధ్యశ్రీనివాస్ తెలిపారు. ఆమెకు కేటాయించిన రిమోట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించవలసిందిగా గ్రామ ప్రజలను అభ్యర్థి తరుపున నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి కోరారు.మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి,ఎంపి రఘువీర్ రెడ్డి లసహకారంతో నిడమానూరు గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అభ్యర్థి తెలిపారు. గ్రామాన్ని పతాక స్థాయిలో అభివృద్ధి చేయడం తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.ప్రజా సేవకు సిద్ధమై, ప్రతి వార్డు?గడపగడపకు చేరుకుంటూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నట్లు శేషు రాజు సంధ్యశ్రీనివాస్ వెల్లడించారు.అదేవిధంగా అనంతరం స్థానిక బాలాజీ పంక్షన్ హాల్లో ముఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 196గ్రామాలల్లో మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు



తెలిపారు.అదేవిధంగా ఒక్క నిడమానూరు మండలకేంద్రంలో 50ఇందిరమ్మ ఇండ్లు మంజూరు. అదేవిధంగా నిడమనూర్ టౌన్ వరకు 250 రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.నిడమనూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శేషరాజు సంధ్య శ్రీనివాస్ భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు..ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ అంకతి సత్యం, మేరెడ్డి వెంకట్ రాహుల్, మేరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,పసుపులేటి సైదయ్యా నాయుడు, యడవల్లి వల్లభ్ రెడ్డి ,మేరెడ్డి వివేక్, మేరెడ్డి వెంకట్ బాబు,ఉన్నం చిన్న వీరయ్యా ,కుంచం సతీష్, మంగినపల్లి వెంకటయ్యా, తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వంపు నాగమణి జానయ్య



**కనగల్ డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి**

)నల్గొండ జిల్లా కనగల్లు మండలంలోని బోయినపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వంపు నాగమణి జానయ్య, ఫుట్బాల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను బోయినపల్లి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఇంటిటి ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ప్రజలతో మమేకమై ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ఉన్న సమస్యలు తమకు మాత్రమే తెలుసు అని వాటిని పరిష్కారం కోసమే ఎన్నికల బరిలో నిలిచాను అన్నారు. తాను మండల కాంగ్రెస్ పార్టీ పోస్టులోని ఉన్నానని బోయినపల్లి గ్రామంలో ప్రతి గడప గడపకు తెలియజేశామన్నారు. ఇచ్చిన హామీల ప్రకారం పనిచేసి ప్రజల మధ్యలో ఉంటానని తెలియజేశారు.ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే సేవ చేసే దృక్పథం ఉన్న తమలాంటి యువతకు ప్రజలు అవకాశం ఇవ్వాలన్నారు. గత 18 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలో పని చేశానని తన సేవను గుర్తించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ గా బోయినపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచి ప్రజల ముందుకు వచ్చానని తెలిపారు. బోయినపల్లి గ్రామ ఓటర్ మహాశయులు మా యొక్క విజ్ఞప్తి ఏమి అనగా మా యొక్క ఫుట్బాల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భిక్షాల సైదమ్మ శ్రీను, పంపు శ్రీనివాస్, పంపు వినోద్, పంపు ప్రవీణ్, రవి, మండలి లింగయ్య, రొయ్య పాపమ్మ, ముత్తమ్మ, పంపు సురేష్, రాజేశ్వరి, గాయత్రి, యాదమ్మ కల్పన రేణుక రాహిల్, గ్రామ ప్రజలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

## – గాయం ఉపేందర్ రెడ్డి జంగిలి శివలీల గెలుపు కోసం ఇంటింటా ప్రచారం



**మిర్యాలగూడ, డిసెంబర్ 09,( ప్రజాజ్యోతి ):**

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి.మంగళవారం మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో మిత్ర పక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని జంగిలి శివలీల ని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచార నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలిపారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత శంకర్ నాయక్ ల ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరిగెడుదన్నారు.పేద ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం అందించిన ఘనత దేశంలోతెలంగాణ రాష్ట్రానికి దక్కుతుందని, నియోజకవర్గంలో అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించారని, ప్రతి ఒక్క లబ్ధిదారులకి 5 లక్షల రూపాయలతో ప్రభుత్వ ఇల్లు నిర్మిస్తుందని గ్రామాలలో ప్రతి ఒక్కరికి ఫ్రీ కరెంటు ద్వారా ఎంతోమందికి మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని జంగలీ శివలలీల కత్తెర గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, మునిసిపల్ వార్డు కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి జంగిలి లింగయ్యా, దామ సైదులు,వీరేపల్లి రామకృష్ణారావు,జంగిలీ లింగయ్యా యాదవ్, బత్తుల ఆంజనేయులు, మండల వెంకటయ్యా నుకపంగా మోహన్ తలకోప్పులకిరణ్ ,నూకపంగా జానయ్యా, నేరెళ్ల సంజయ్ కుమార్, జంగిలీ గోపి పదర వినోద్, బత్తుల శివ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి సేవ శక్తి వేళయింపుశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప బృందం

పొడిచేడుమోత్కూర్ డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోని పొడిచేడు గ్రామంలో నీ శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప బృందం పొడిచేడు అయ్యప్ప స్వామి సన్నిధానంలో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, వంగాల సత్యనారాయణ, సుధేష్ణ, నాయకులు, పొడిచేడు



గ్రామ సర్పంచ్ అభ్యర్థి, జిట్ట సైదులు, అలాగే పదిమంది వార్డ్ మెంబర్ అభ్యర్థులు, దేవాలయ వాతావరణం నినాదాలతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయానికి చేరుకొని స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం, శాంతి, ఐక్యత కోసం ప్రార్థనలు చేశారు. పూజల అనంతరం పొడిచేడు దాచారం అయ్యప్ప లకు అన్నదాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కన్య స్వాములు, కత్తి స్వాములు, గంట స్వాములు, గదా స్వాములు, పేరు స్వాములు, గురు స్వాములు, అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**విద్యార్థుల తమ హక్కులు తెలుసుకోవాలి**

**విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలి న్యాయమూర్తి వి,మాధవిలత**

**భువనగిరి,డిసెంబర్ 9(ప్రజాజ్యోతి)**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన,న్యాయమూర్తి ఎ జయరాజు వారి సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి మాధవిలత భువనగిరి ఎస్.బి.ఐ,కెనరా,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మరియు ఇతర సంస్థల మేనేజర్లతో సమావేశం,నిర్వహించారు.ఈ సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ వివిధ కోర్టులలో పెండింగులో బ్యాంకు లేదా ఆర్థిక సంస్థలు అనగా చిట్ ఫండ్ సంస్థల ఋణ బకాయిలు,మరియు చెక్ బౌన్స్ పెండింగ్ కేసులను గుర్తించి ముందస్తుగా జాతీయ లోక్ అదాలత్ 21.12.2025 లోపల న్యాయ సేవ అధికార సంస్థకు పంపించినట్లయితే మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించటానికి వీలు అవుతుందని,దీనివలన పెండింగ్ జాప్యం తగ్గి ఇరుపక్షాలు,సత్వర న్యాయం పొందటానికి అవకాశం ఉంటుందని,పెండింగులో లేని కేసులను కూడా ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించు కోవచ్చని తెలిపి,దీనిపై బ్యాంకు వారికి,చిట్ ఫండ్ సంస్థలకు తగిన సూచనలు చేసి,దీనిపై వారు తగిన ప్రచారం చెయ్యాలని కోరారు. తదుపరి అనంతారంలోని మహాత్మా జ్యోతిభా పూలే బాలల గురుకుల పాఠశాలను సందర్శించి,జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ పథకం పరిధులను అనుసరించి బాలల సంరక్షణ,హక్కులు అంశాలపై పరిశీలించి తగు కార్యాచరణ చేయాల్సి



ఉంటుందని తెలిపి వసతులను,పరిశీలించి, న్యాయ పరమైన సేవలపై విద్యార్థులు,ఉపాధ్యా యులకు తెలియచేశారు

# వడ్లకొండ లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్

**నాగారం డిసెంబర్ 09 ప్రజా జ్యోతి.**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండలం ప్రస్తాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వడ్లకొండ రాములు గౌడ్ గారి తండ్రి గారైన వడ్లకొండ లక్ష్మయ్య గారు ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ గాదరి కిషోర్ కుమార్ లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి కార్యకర్త కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఆయన వెంట నాగారం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపెల్లి ఉప్పలయ్య, తిరుమలగిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకుడు కేశగాని అంజయ్య, కట్ట సత్యనారాయణ, మల్యాల అశోక్, మొగలగాని అనిల్ గౌడ్,



బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ అంజయ్య గౌడ్, అనిల్, శేఖర్ ,శ్రీనివాస్, ఎల్లయ్య ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## సంస్థాన్ నారాయణపురంలో.. 5 గిరిజన తండాలు ఏకగ్రీవం, 26 పంచాయతీలలో ఎన్నికలు

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 09, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలో 31 గ్రామ పంచాయతీల గాను ఐదు గిరిజన గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. మరో 26 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల 17న మూడో విడత లో ఎన్నికలు జరగనున్నన్నాయి. ఈ మండలంలో పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరణ చేయడానికి మంగళవారమే చివరి రోజు. దీనితో గత నాలుగు ఐదు రోజులుగా పలు గిరిజన తండాలలో ఏకగ్రీవాల కోసం చేసిన ప్రయత్నాలు చివరి రోజుకు కొలిక్కి వచ్చాయి.



నామినేషన్ల సమయంలోనే మూడు గిరిజన తండాలలో ఒక్కొక్కటి చొప్పున నామినేషన్లను వేశారు. మరో రెండు తండాలలో వేసిన నామినేషన్లను ఉపసంహరించుకొని ఏకగ్రీవం చేసుకున్నారు. దీనితో మండలంలోని రాచకొండ తండా సర్పంచుగా కాట్రోతు అనిత రఘునాయక్, వాచ్యా తండా సర్పంచుగా వాంకుడు శోభ సుధాకర్









నాయక్, పల్లగట్టు తండా సర్పంచ్ గా కేలోతు విజయేందర్ నాయక్, గంగ మూల తండా సర్పంచ్ గా కరంతోతు లచ్చు నాయక్, కడప గండి తండా సర్పంచిగా కరెంటూతు రాము నాయక్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## తొలి నెంబర్‌లో ఉంగరం గుర్తు ? హారికలో ఆనందం హారికను అభినందించిన బిఆర్ఎస్ నేతలు గ్రామాని అభివృద్ధి చేస్తానని హారిక హామీ

**చౌటుప్పల్,డిసెంబర్ 9 ( ప్రజా జ్యోతి )**

ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన దేవలమ్మ నాగారం సర్పంచ్ అభ్యర్థి కొండ హారిక విజయకుమార్ కోరారు. మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం సాయంత్రం ఎన్నికల అధికారులు సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు చేపట్టారు.సర్పంచ్ అభ్యర్థులకు తెలుగు అక్షరమాల విధానంలో గుర్తులు కేటాయించగా, హారికకు మొదటి నెంబరులోనే 'ఉంగరం' గుర్తు రావడంతో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో హర్షధ్వానాలు చేశారు. స్థానిక నాయకులు హారికను అభినందించారు.ఈ సందర్భంగా హారిక మాట్లాడుతూఉంగరం గుర్తు రావడంతో ప్రజల నుండి ఆశీర్వాదం మరింత పెరిగిందన్నారు . గ్రామ అభివృద్ధి, శుద్ధి నీటి సరఫరా, రోడ్లు, యువత?మహిళల సంక్షేమం నా ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. మీ ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో విజయం సాధిస్తాను" అని తెలిపారు. ప్రజలు అభివృద్ధిని చూసేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.




# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన వేములపల్లి మండల నాయకులు



**వేములపల్లి డిసెంబర్ 09 ప్రజా జ్యోతి:-**

ఈరోజు ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం నందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు ఆకర్షతులై రావులపెంట గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల మేకల నర్సయ్య ఆధ్వర్యంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షులు ×పిండి సతీష్ రెడ్డి బిఆర్ఎస్ మండల కమిటీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ ×వల్లపుదాసు మల్సూర్ , యాదవ సంఘం గండ్ర రాము మరియు గుంట రాము బిఆర్ఎస్ నాయకులు గుర్రం రాజశేఖర్ రెడ్డి, చిట్యాల పవన్, శీలం ఆదిత్య, శీలం సైదులు, చీమల నరేష్, తమ్మిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అందిస్తున్న సేవలను నచ్చి మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి ఎం ఎల్ ఎ బిఎల్ఆర్ సరైన నాయకుడు అని భావించి వారి నాయకత్వం లో నడిచేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు..

# ఘనంగా సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

**భువనగిరి,డిసెంబర్ 9(ప్రజాజ్యోతి**

)సోనియా గాంధి జన్మదిన సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రం లో ని ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణి చేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ ఎండీ మజహర్ గుర్రాల శ్రీనివాస్,ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ డిసెంబర్ 9నాడు ఆమె జన్మదిన సందర్భంగా ప్రకటించడం జరిగిందని అన్నారు.అదే విధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి



నుండి రాష్ట్రం మొత్తం బి ఆర్ ఎస్ చేతిలో ఆగమైయిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో గరిడేపల్లి మండలంలోనే అత్యధిక ఏకగ్రీవ సర్పంచులు మండల వ్యాప్తంగా 59 వార్డుల ఏకగ్రీవం

**గరిడేపల్లి,డిసెంబర్ 09(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 8 మంది సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో 33 గ్రామ పంచాయతీలు ఉండగా 8 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మండలంలో మొత్తం 300 వార్డులు ఉండగా 59 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని కోదండరామపురం గ్రామపంచాయతీ నుంచి మచ్చ ముత్తమ్మ, కాల్వపల్లి లో సంద్రపంగు బజారమ్మ, మర్రికుంటలో కరణం భద్రయ్య, రాయినిగూడెంలో గుండు రామాంజి, వెంకట్రాంపురం లో కీసరి వెంకటరమణ, మంగాపురంలో బత్తిని అంజయ్య, అబ్బిరెడ్డిగూడెంలో ఎడవెల్లి కమలమ్మ, లక్ష్మీపురం గ్రామంలో కుసుమ నర్సిరెడ్డి సర్పంచులు గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు మంగళవారం తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



గరిడేపల్లి,డిసెంబర్ 9,(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని పొనుగోడు గ్రామ శివారులో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన జలగం సిద్దయ్య (45) అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై వెళుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కల్టివేటర్ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన సిద్దయ్యను ఆసుపత్రికి 108 లో తరలించి చికిత్స అందిస్తుండగా చనిపోయినట్లు తెలిపారు. సిద్దయ్య గడ్డిపల్లి నుంచి గరిడేపల్లి వైపుకు మోటార్ సైకిల్ పై వస్తుండగా ముందుగా కల్టివేటర్ తో వెళుతున్న ట్రాక్టర్ ను ప్రమాదవశాత్తు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. చనిపోయిన సిద్దయ్య అప్పన్నపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో 7వ వార్డు సభ్యునిగా పోటీ చేస్తున్నారు. ఊహించని విధంగా రోడ్డు ప్రమాదంలో సిద్దయ్య చనిపోవడం పట్ల గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు.

## బ్యాట్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి : గిర్కటి నిరంజన్ గౌడ్

ప్రజల సమస్యలను వినడం, పరిష్కారం చూపడం మా ప్రథమ కర్తవ్యం.చౌటుప్పల్, డిసెంబర్ 9 ( ప్రజా జ్యోతి )స్థానిక సంస్థల మూడో విడత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన దండు మల్కాపురం సర్పంచ్ అభ్యర్థి గిర్కటి నిరంజన్ గౌడ్ ప్రజల మద్దతు కోరారు. "బ్యాట్ గుర్తుపై ఓటు వేసి, నన్ను భారీ మెజార్టీతో గెలిపించండి" అని అభ్యర్థించారు.మంగళవారం సాయంత్రం నిరంజన్ గౌడ్ దండు మల్కాపురంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ దీపాలు, సీసీ రోడ్లు వంటి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతామని చెప్పారు.ప్రజల సమస్యలను వినడం, పరిష్కారం చూపడం మా ప్రథమ కర్తవ్యం. మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికి మంచి సేవ అందించడానికి కట్టుబడి ఉంటాను" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి గ్రామ ప్రజలు బలపర్చిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగూడూరు వెంకట్ రెడ్డి



**నల్గొండ రూరల్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)**

స్థానిక ఎన్నికలలో భాగంగా నల్గొండ జిల్లా, నల్గొండ మండలం దీపకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పార్టీ రెబల్ సర్పంచ్ అభ్యర్థి గూడూరు వెంకట్ రెడ్డి కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామంలో ఏ సమస్య రాకుండా చూసుకుంటాని అన్నారు. పార్టీలకు అతీతంగా ఉండి పని చేస్తానన్నారు.అభివృద్ధి చేసే వాడికి పట్టం కట్టాలన్నారు. గతంలో వార్డు నెంబర్ గా అనేక కార్యక్రమాలు వాటర్ పైప్ లైన్లు సిసి రోడ్లు ఇంకా అనేక పనులు గ్రామాభివృద్ధి కోసం కృషి చేశానని గ్రామ అభివృద్ధి కోసం ఖచ్చితంగా పనిచేస్తానని అన్నారు. గ్రామ ప్రజలందరినీ కోరుకునేది ఏమనగా మీ అమూల్యమైన ఓటు మా కత్తెర గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో.. గూడూరు శేఖర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి వెంకట్ రెడ్డి, బోగరి రామకృష్ణ, యనమల్ల రాజశేఖర్ ,శ్రీనివాస్ ,పేరుమల్ల మధు, దాసు మహిళలు, యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బ్యాట్ గుర్తు పైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి : గౌరి శ్రీనివాస్ గౌడ్

**బ్యాట్ గుర్తు రావడంతో కాంగ్రెస్ నేతల్లో సంబరం గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం**



చౌటుప్పల్, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):స్థానిక సంస్థల మూడో విడత ఎన్నికల్లో మంగళవారం ఎన్నికల అధికారులు సర్పంచ్?వార్డు అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన దేవలమ్మ నాగారం సర్పంచ్ అభ్యర్థి సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్ కు బ్యాట్' గుర్తు కేటాయించబడింది. గుర్తు రావడంతో పార్టీ నేతలు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గౌరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తనను బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిస్తే రానున్న రోజుల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ సహకారంతో గ్రామం లో అభివృద్ధి పనులు వేగంగా ప్రారంభిస్తామన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ దీపాలు, సీసీ రోడ్లు వంటి ముఖ్యమైన పనులపై ప్రత్యేక శ్రద్ధ గ్రామంలోని ప్రతి సమస్యకు పరిష్కారం తీసుకురావడమే నా లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి ఆకు పూజ..



యాదగిరిగుట్ట డిసెంబర్ 09(ప్రజా జ్యోతి):శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఆకు పూజలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొనియున్నారు..

## సర్వేల్ గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాబ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నలపరాజు పద్మ స్వామి

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 09, (ప్రజాజ్యోతి) :**

సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లడమే తమ లక్ష్యమని గ్రామపంచాయతీ పరిధిలో బరిలో నిలబడిన బిఆర్ఎస్ అభ్యర్థి నలపరాజు పద్మ స్వామి అన్నారు. నాకు కేటాయించిన "బ్యాట్ గుర్తు" పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓట్లు హక్కు చాలా ముఖ్యమని తెలిపారు. అభివృద్ధి చేసే నిజాయితీ గల వ్యక్తులను ఎన్నుకోవాలని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలు గా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవ చేస్తున్నామని అన్నారు. గ్రామంలో చాలా సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు నాకు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. గ్రామ సమస్యలు తెలిసినవారికి ఓటు వేసి గెలిపించుకుంటే మన ఊరు వాడ అన్ని చక్కగా అభివృద్ధి చెందుతాయి. ఏమి తెలియని వ్యక్తికి ఓటు వేసి అభివృద్ధిని దూరం చేసుకోవద్దని ప్రజలను కోరారు. ప్రజలందరూ మాకు మద్దతుగా నిలవాలని కోరారు. గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి జరగాలంటే నలపరాజు పద్మ స్వామి బ్యాట్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలని కోరారు.





# యాదగిరిగుట్ట మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గ్రామ పంచాయితీ ఎన్నికల ప్రచారం

**యాదగిరిగుట్ట డిసెంబర్9(ప్రజా జ్యోతి)**

యాదగిరిగుట్ట మండలంలోని బీర్ల అయిలయ్య సొంత గ్రామం సైదాపూర్,మాసాయిపేట గ్రామం,గౌరయిపల్లి, సాధువేలి ,,కాచారం,ధర్మారెడ్డి గూడెం,చిన్న కందుకూరు, పెద్దకందుకూరు, చోల్లేరు,వంగపల్లి, రామాజిపేట, గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి గ్రామాలను ఈ ప్రజా పాలనలో అభివృద్ధి చేసుకుందామన్నారు.రాష్ట్రంలో ప్రజా





ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి. సంక్షేమ పథకాలే కాంగ్రెస్ మద్దతు తెలిపిన సర్పంచ్, వార్డు అభ్యర్థులను గెలిపి స్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభి వృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. గత పదేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయని ఇందిర



మ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండే ళ్లలోనే అమలు



చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగయ్యాయని ప్రజలు చెప్తుంటే సంతోషంగా ఉందన్నారు. మతం పేరుతో బీజేపీ, అక్రమంగా సంపాదించిన సొమ్ముతో బీఆర్ఎస్ గెలవాలని చూస్తోందన్న ఆయన.. బీఆర్ఎస్, బీజేపీ ప్రలోభాలకు ప్రజలు లొంగబోరని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో నియోజకవర్గంలో 90 శాతానికి పైగా సర్పంచ్ స్థానాలను గెలుచుకోబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతులకు బీమా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్టు వివరించారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాంతాల లక్ష్యమని,గ్రామీణ అభివృద్ధి,ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రభావంతో ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అవుతున్నారని, ప్రతి ఒక్కరికీ పార్టీ ఎల్లపుడు ఉంటుందన్నారు.

## ఆశీర్వదిస్తే.. అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మోసాల శ్రీను

నిడమనూరు, డిసెంబర్09(ప్రజాజ్యోతి)ః శాఖాపురం సర్పంచ్ గా తనను ఆశీర్వాదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపుతా అని సర్పంచ్ అభ్యర్థి మోసాల శ్రీనివాస్ అన్నారు. శాఖాపురంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చేకూరి హన్మంతరావు నివాసంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. పెద్దలు కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్



నేత చేకూరి హన్మంతరావు సహాయ, సహకారాలతో గ్రామ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. శాఖాపురం గ్రామ ఓటర్లు ఆశీర్వదించి సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ చేకూరి వంశీ చరణ్, దేవదానం,పోలేపల్లి ఇసాక్, ఎలిశా, కట్టా నరసింహారావు, అనుక ,తదితరులు, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ సాధన దినం

**తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసిన బీఆర్ఎస్ శ్రేణులు.**

తెలంగాణ సాధన దినాన్ని సత్తుపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సాధనకు ప్రాణం పెట్టి పోరాడిన కేసీఆర్ దీక్ష విజయవంతమైనదని అన్నారు. డిసెంబర్ 9ను పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు విశేషంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమాన్ని సత్తుపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహేష్ మాట్లాడుతూ, రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేపట్టిన దీక్ష తెలంగాణ ప్రజల పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణా తల్లి కరుణ కటాక్షాలతో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పాలాభిషేకం అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులు ఏకతా, సంకల్ప సూచకంగా పింక్ బెలూన్లను ఆకాశంలోకి ఎగురవేశారు. కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, టౌన్ అధ్యక్షులు, యువజన విభాగం ప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రాంతం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించేలా సంబరాలు జరిగాయి.

## గ్రామాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం : దయాకర్‌రెడ్డి

**వెదుళ్ళచెర్వులో సాలె ఈరమ్మ, బాలాజీ నగర్ తండాలో రమావత్ రమణను గెలిపించాలని పిలుపు**

**తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ ఇన్‌చార్జి విస్తృత ప్రచారం**

తిరుమలాయపాలెం : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపు వచ్చిందని, గ్రామాలను ప్రగతిపథంలో నడిపించే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలోని వెదుళ్లచెర్వు, బాలాజీనగర్ తండా పంచాయతీల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... వెదుళ్లచెర్వులో సీపీఐ(ఎంఎల్) మద్దతుతో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సాలె ఈరమ్మను, బాలాజీనగర్ తండాలో కాంగ్రెస్ అభ్యర్థి రమావత్ రమణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందని ఆయన తెలిపారు. పేదలకు ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి హామీలను కాంగ్రెస్ ఇప్పటికే అమలు చేసి చూపించిందని దయాకర్‌రెడ్డి గుర్తు చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉందన్నారు. ఈ సంక్షేమ పథకాలు కేవలం మాటలు కావు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న హామీలు అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ , మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, జడల నగేష్ గౌడ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

